నేడు నండూరి రామకృష్ణమాచార్య జయంతి

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 28 : నండూరి రామకృష్ణమాచార్య సాహిత్య పీఠం, నవ్య సాహితీ సమితి సంయుక్తాధ్వర్యంలో శ్రీకృష్ణ దేవరాయ తెలుగు భాషా నిలయం ప్రాంగణంలో గల ఆడిటోరియంలో మహాకవి డాక్టర్ నండూరి రామకృష్ణమాచార్య 104 జయంతి సభను నేడు సోమవారం సాయంత్రం నిర్వహిస్తున్నట్లు నవ్య సాహితీ సమితి సమన్వయకర్త వేమరాజు విజయకుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నండూరి రామకృష్ణమాచార్య స్మారక పురస్కారాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్త వి.ఎస్.ఆర్ మూర్తికి ప్రదానం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రముఖ సాహితీవేత్త ఆచార్య టి. గౌరీ శంకర్ అధ్యక్షతన జరగనున్న ఈ సభలో రాష్ట్ర ఖజానా లెక్కల శాఖ ఉప సంచాలకులు జి. వసుంధర, దాశరథి పురస్కారగ్రహీత డాక్టర్ అయాచితం శ్రీధర్, సాహితీ వేత్తలు కె. సాగరరావు, ఆత్మకూరి గాంధీ, డాక్టర్ ఆచార్య ఫణీంద్ర తదితరులు పాల్గొంటారని తెలిపారు.

అలరించిన భక్తి సంగీతం

మహాతి ఆర్ట్స్ ఆధ్వర్యంలో ధార్మిక సాహిత్య సంగీత మహా సభల సందర్భంగా ప్రముఖ సంగీత విధ్వాంసురాలు వింజమూరి లక్ష్మి బృందంచే యాదగిరిగుట్ట దేవాలయ ప్రాంగణంలో కర్ణాటక భక్తి సంగీత కచేరీలో భాగంగా పలు కీర్తనలు ఆలపించి అలరించినట్లు మహాతి ఆర్ట్స్ కార్యదర్శి వి. క్రిష్ణకుమార్ తెలిపారు.

– తెలుగు యూనివర్సిటీ

డా.రేష్మకు కేంద్ర మంత్రి అభినందన

డా.రేష్మను సన్మానిస్తున్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

అంబర్‌పేట, ఏప్రిల్ 28 : నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ జాతీయస్థాయి పరీక్షలో బంగారు పతకాన్ని సాధించిన ఇ.ఎన్. టి డాక్టర్ రేష్మను జైస్వాల్‌గార్డెన్‌లోని వారి నివాసంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి బొకే అందజేసి సత్కరించి అభినందించారు. ఆమెతో వారి తల్లిదండ్రులు వినోద్‌కుమార్, శారదాంబలను కూడా శాలువాతో సన్మానించారు.

గౌడ సమ్మేళనం ..

గ్రేటర్ హైదరాబాద్ గౌడ సంఘం నాయకుడు సుభాష్‌పటేల్ ఆధ్వర్యంలో ఆదివారం గౌడ సమ్మేళనాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ ఉమాయాదవ్, కన్నె రమేశ్‌యాదవ్ హాజరయ్యారు. గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. – కాచిగూడ, ఏప్రిల్ 28

సికింద్రాబాద్‌లో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం

కవాడిగూడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

● ఎమ్మెల్యే ముఠా గోపాల్

పద్మారావు గౌడ్ గెలుపు పక్కా ..

చిక్కడపల్లి : సికింద్రాబాద్‌లో పద్మారావుగౌడ్ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ఆదివారం గాంధీనగర్ డివిజన్ ఆర్‌బీఐ క్వాటర్స్ తదితర ప్రాంతాల్లో ముఠా జయసింహ ప్రచారం నిర్వహించారు. గాంధీ నగర్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు రాకేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఎన్నికల పరిశీలకుడు శివముదిరాజ్, నాయకులు ముఠా నరేశ్, శ్రీకాంత్, పున్న సత్యనారాయణ, సుధాకర్, ఎస్‌టీ ప్రేమ్, జీవై గిరి, రాంచందర్, భోనం బన్నీ, మోహన్, శేకర్, జహంగీర్, రవిశంకర్ గుప్తా, హన్మంతు, కిరణ్, దేవయ్య, అరుణ శ్రీ, వనజ, స్వరూప, సుధ, పాల్గొన్నారు.

ముషీరాబాద్, ఏప్రిల్ 28: సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానంలో తమ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించడం ఖాయమని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. నగరంలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపించబోతున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం కవాడిగూడ డివిజన్‌లోని పలు బస్తీల్లో ఆయన బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజాహితం కోసం పనిచేస్తూ నిత్యం ప్రజల మధ్య ఉండే పార్టీనే ఓటర్లు ఆదరిస్తారని, ఆవకాశవాద నాయకులు, అందుబాటులో ఉండని నేతలను చిత్తుగా ఓడించడం ఖాయమన్నారు. సికింద్రాబాద్ ఎంపీగా కిషన్‌రెడ్డిని గెలిపిస్తే నగర ప్రజలకు అందుబాటులో లేకుండా పోయారని, కిషన్‌రెడ్డి సికింద్రాబాద్‌కు చేసింది ఏమిలేదని అన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని, ఆ పార్టీ తీరును నాలుగు నెలల్లోనే ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా వ్యవహరించి, ప్రజల మధ్య ఉండే పద్మారావు గౌడ్‌ను ఎంపీగా గెలిపించాలని, తద్వారా నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు ముఠా జయసింహ తదితరులు పాల్గొన్నారు.

పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ముఠా నరేశ్, ముఠా జయసింహ తదితరులు

అభివృద్ధికి పాటుపడే బీఆర్ఎస్‌ను గెలిపించండి

గోషామహల్ నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిస్తున్న హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్

● హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్

అబిడ్స్, ఏప్రిల్ 28 : బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే హైదరాబాద్ నగరంలో వాడ, వాడలా అభివృద్ధిచేపడ్తానని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో ఆయన పాదయాత్ర చేసి ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు. అనంతరం గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. పది సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు అన్ని వర్గాల వారికి సమ ప్రాధాన్యత కల్పిస్తూ సంక్షేమ పథకాలను చేపట్టడం జరిగిందన్నారు. నిమిషం కూడా కరెంట్ పోకుండా కోతలు లేని విద్యుత్‌ను అందించిన ఘనత ముఖ్యమంత్రిగా కేసీఆర్‌కు దక్కిందని తెలిపారు. కాంగ్రెస్ తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబర్‌పేట, ఏప్రిల్ 28 : సామాజిక సేవా సంస్థ శ్రీలక్ష్మీ వెంకటేశ్వర పోలాప్రగడ చారిటబుల్ ట్రస్టు(ఎస్ఎల్‌వీపీసీటీ) వ్యవస్థాపక దినోత్సవాలు ఆదివారం బాగ్‌అంబర్‌పేటలోని శ్రీ షిరిడీ సాయిబాబా సంస్థాన్‌లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మైండ్ మేనేజ్‌మెంట్ హెచ్ఆర్ వంగిపురపు రవి కుమార్, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియల్ రంగారెడ్డి జిల్లా విశ్రాంత రీజినల్ ఇన్‌స్పెక్టర్ తూడి హన్మంతరెడ్డి హాజరై మాట్లాడారు. ఎస్ఎల్‌వీపీసీటీ ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు వసతి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మేనేజింగ్ ట్రస్టీ రామకృష్ణ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసానికి చేయూతనందించేందుకు తమ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వసతి గృహాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి ఏటా ఇంటర్వ్యూ ద్వారా విద్యార్థులను ఎంపిక చేసి వసతి, భోజనం ఏర్పాటుతో పాటు ఉచితంగా బస్‌పాసులు కూడా అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎల్‌వీపీసీటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్ఎల్‌వీపీసీటీ వ్యవస్థాపక వేడుకలు

మాట్లాడుతున్న మేనేజింగ్ ట్రస్టీ రామకృష్ణ

పద్మారావుగౌడ్‌ను గెలిపించండి : ఎమ్మెల్యే వెంకటేశ్

ఓయూ వద్ద వాకర్స్‌కు కరపత్రాలు అందజేసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, ఏప్రిల్ 28 : సికింద్రాబాద్ లోక్‌సభ నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న టి.పద్మారావుగౌడ్‌కు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ వాకర్స్‌ను అభ్యర్థించారు. అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ఆదివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీ వద్ద వాకర్స్‌ను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తి పద్మారావుగౌడ్ అని అన్నారు. ఆయన గెలిస్తే సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

న్యూ ఇందిరానగర్ పోచమ్మ దేవస్థాన కమాన్ ప్రారంభం

కమాన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, ఏప్రిల్ 28 : నల్లకుంట డివిజన్ న్యూ ఇందిరానగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీమాతా పోచమ్మ అమ్మవారి దేవాలయం కమాన్‌ను ఆదివారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రారంభించారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ కమాన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అమ్మవారి గుడికి కమాన్ కట్టించాలన్న స్థానికుల కోరిక మేరకు ఎమ్మెల్యే అందుకు సమ్మతించి కమాన్ పనులకు శంకుస్థాపన చేశారు. నిర్మాణం పూర్తికావడంతో ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జాలా సోమనాథ శాస్త్రి , బి. విజయలక్ష్మి తదితరులు

పుస్తకావిష్కరణ..

చిక్కడపల్లి, ఏప్రిల్ 28 : సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ జ్యోతిష్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం జ్యోతిష్య సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ జ్యోతిష్య నిపుణురాలు పుష్పా రాజేశ్వరి రచించిన 'వైవాహిక జీవితం శాస్త్రీయ జాతక పొంతన ' అనువాద పుస్తకాన్ని ఆవిష్కరించారు. కేంద్రం అధ్యక్షురాలు డాక్టర్ బి. విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ జ్యోతిష్య నిపుణులు జాలా సోమనాథ శాస్త్రి,నాడి జ్యోతిష్య పత్రిక పాత్రకేయులు తాడి కేదార్నాథ్, బ్రహ్మశ్రీ విరివింటి ఫణి శశాంఖ శర్మ, ఎం. శ్యాంప్రసాద్, మహేశ్ చందర్ హాజరై ప్రసంగించారు.

కేంద్ర మంత్రి రాజ్‌వర్ధన్‌సింగ్ రాథోడ్ ఎన్నికల ప్రచారం

అబిడ్స్, ఏప్రిల్ 28 : హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం గోషామహల్, బేగంబజార్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో కేంద్ర యువజన సర్వీసులు, క్రీడలు, పరిశ్రమల శాఖ మంత్రి రాజ్‌వర్ధన్‌సింగ్ రాథోడ్ బీజేపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలతతో కలిసి ప్రచారాన్ని చేపట్టారు. అనంతరం మంత్రి రాజ్‌వర్ధన్‌సింగ్ రాథోడ్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో అభివృద్ధి జరగాలంటే బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు వి. పాండు యాదవ్, బేగంబజార్ కార్పొరేటర్ జి శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అహ్మద్‌నగర్‌లో బీఆర్ఎస్ ప్రచారం

నాంపల్లి నియోజకవర్గం అహ్మద్‌నగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ లోక్‌సభ ఎంపీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు తరపున పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. లోక్‌సభ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని నాంపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి సీహెచ్. ఆనంద్‌కుమార్ గౌడ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సి.సంజయ్, అనంత్‌రాములు గౌడ్, మమత శ్రీశైలంగౌడ్, మెట్టు నట్‌రాజ్, చెన్న బత్ని లక్ష్మీనారాయణ, సాయిగౌడ్, వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, ఏప్రిల్ 28

సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో దానం నాగేందర్‌కు మద్దతుగా కాంగ్రెస్ నాయకులు, గన్‌ఫౌండ్రి డివిజన్ మాజీ కార్పొరేటర్ మమతా సంతోష్ గుప్తా దంపతులు ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. – అబిడ్స్

యాచకులకు డబ్బులు కాదు నీరు, ఆహారాన్ని అందించండి

యాచకులకు డబ్బు దానం చేయకుండా ఆహారాన్ని, తాగు నీరును అందించాలనే లక్ష్యంతో నాంపల్లి రైల్వే స్టేషన్ వద్ద జీఆర్పీఎస్ ఇన్‌స్పెక్టర్ బి.ప్రవీణ్‌కుమార్ ఆదివారం ఆర్‌పీఎఫ్ సిబ్బందితో నీరు ఆహారం అందించి స్ఫూర్తిగా నిలిచారు.

– తెలుగు యూనివర్సిటీ

లంగర్‌హౌస్‌లో ఎంఐఎం ప్రచారం

కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్, గోల్కొండ, నానల్‌నగర్, టోలిచౌకి డివిజన్‌లలో ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ తరపున ఎన్నికల ప్రచారాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్ పాల్గొన్నారు.

– మెహిదీపట్నం ఏప్రిల్ 28

హైద్రాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సమీర్ వలీఉల్లాహ్‌ను ఆదివారం కార్వాన్ నియోజకవర్గం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

– మెహిదీపట్నం

బీజేపీకి ఓటు వేస్తే అభివృద్ధి నిలిచిపోతుంది

● సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్



అఫ్జల్‌సాగ్‌లో మహ్మద్ ఫెరోజ్‌ఖాన్‌తో కలిసి ఎన్నికల ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నాగేందర్‌కు హారతి పట్టి స్వాగతం పలుకుతున్న మహిళలు

అబిడ్స్, ఏప్రిల్ 28 : బీజేపీకి ఓటు వేస్తే అభివృద్ధి పూర్తిగా నిలిచి పోతుందని సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. సికింద్రాబాద్ నుంచి బీజేపీ తరపున ప్రాతినిధ్యం వహిస్తూ కేంద్ర మంత్రిగా కొనసాగుతున్న కిషన్‌రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. నాంపల్లి నియోజకవర్గం పరిధిలోని సీతారాంబాగ్, అఫ్జల్‌సాగర్ ప్రాంతాలలో ఆయన టీపీసీసీ సీనియర్ నాయకులు మహ్మద్ ఫెరోజ్‌ఖాన్, పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగుల వినోద్‌కుమార్, ఫరీద్, సంతోష్‌గుప్తా, మాజీ కార్పొరేటర్ మమతా గుప్తా, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్, విజయ్, దశరథ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

భోజగుట్ట వాసులకు ఆరు నెలలో పట్టాలు ఇప్పిస్తా

మెహిదీపట్నం : సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి తనను గెలిపిస్తే ఆరు నెలలలోపు పట్టాలను మంజూరు చేయించి నివాసాలు నిర్మించుకునేందుకు అన్ని వసతులు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. నాంపల్లి సెగ్మెంట్ పరిధిలోని భోజగుట్ట, వివేకానందనగర్ తదితర ప్రాంతాలలో ఆయన టీపీసీసీ నాయకులు మహ్మద్ ఫెరోజ్‌ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండా తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏ భిమేశ్వర్

ఉచితాలంటూ ఊదరగొడుతున్నారు

చిక్కడపల్లి,ఏప్రిల్ 28 : జన విజ్ఞాన వేదిక హైదరాబాద్ నగర 18వ మహాసభలు ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా బిట్స్ పిలాని అసిస్టెంట్ ప్రొఫెసర్ ఏ భిమేశ్వర్, సీసీఎంబీ రీసెర్చ్ స్కాలర్ ఆదిత్య ఉండ్రు హాజరై మాట్లాడారు. రాజకీయ పార్టీలు అమలుగాని హామీలను మ్యానిఫెస్టోలో చేర్చుతున్నాయని అన్నారు. ఉచితాలంటూ ఊదరగొడుతూ ఓట్లు పొందుతున్నాయని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరిస్తున్నాయని పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్వరరావు, వేదిక రాష్ట్ర నాయకులు ప్రొఫెసర్ ఏ రామచంద్రయ్య, ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీలు ప్రారంభం

ఇంటర్ స్కూల్ గ్రేటర్ హైదరాబాద్ తైక్వాండో ఓపెన్ ఛాంపియన్ షిప్ సబ్ జూనియర్, సీనియర్ క్రీడా పోటీలు ఆదివారం రాంనగర్ సెయింట్ పాయిస్ స్కూల్ ప్రాంగణంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్ హాజరై విజేతలకు మెడల్స్ అందజేశారు. – ముషీరాబాద్

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నాంపల్లి నియోజకవర్గంలో గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించిన మాజీ హోంమంత్రి మహామూద్ అలీని నాంపల్లి బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి సీహెచ్ ఆనంద్‌కుమార్‌గౌడ్, పార్టీ కో-ఆర్డినేటర్ ప్రదీప్ అగర్వాల్ పాల్గొని ఘనంగా సత్కరించారు.

– తెలుగు యూనివర్సిటీ

ఘనంగా బోనాలు..

అంబర్‌పేటలో శ్రీముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ, శిఖర పునఃప్రతిష్ఠ మహోత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదివారం అమ్మవారికి మహిళలు ప్రతి ఇంటి నుంచి బోనాలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు.

– అంబర్‌పేట, ఏప్రిల్ 28

కేంద్రం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నది

చిక్కడపల్లి,ఏప్రిల్ 28 : కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నదని పలువురు వక్తలు విమర్శించారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్(టీపీఎఫ్)ఆధ్వర్యంలో ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'మనువాద ఫాసీజానికి వ్యతిరేకంగా పోరాడుదాం– ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం' అనే పేరిట సదస్సును నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ హరగోపాల్, పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రొఫెసర్ కాశీం, సీనియర్ పాత్రికేయుడు పాశం యాదగిరి పాల్గొని మాట్లాడారు.

కురుమల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

బీర్ల ఐలయ్యకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న కురుమ కాంగ్రెస్ పార్టీ నాయకులు

అబిడ్స్, ఏప్రిల్ 28 : కురుమల అభ్యున్నతికి ప్రభుత్వం పాటు పడుతుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. నాంపల్లి గాంధీభవన్‌లో నేడు నిర్వహించనున్న కురుమల ఆత్మీయ సమ్మేళనానికి హాజరు కావాలని బీర్ల ఐలయ్యకు ఆహ్వాన పత్రికను అందజేశారు. కురుమ జేఏసీ నాయకుడు గొరిగె మల్లేశ్, కురుమ సంఘం యువత రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్‌కుమార్, ఉస్మానియా జేఏసీ నాయకుడు కొంగల పాండు, కేవైసీఎస్ నాయకుడు ఎమ్మె మహేందర్, సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నాడి రమేశ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ హెచ్ గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లేపల్లిలో నాంపల్లి ఎమ్మెల్యే పర్యటన

ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నామని నాంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. ఆదివారం మల్లేపల్లి డివిజన్‌లో ఎమ్మెల్యే మహ్మద్‌మాజీద్ హుస్సేన్ ఇంటింటికీ తిరిగి ప్రజలతో సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు.

– మెహిదీపట్నం

కలర్ బెల్ట్‌ల ప్రదానోత్సవం

కాచిగూడ, ఏప్రిల్ 28: చిన్నతనం నుంచే కరాటేను నేర్చుకోవాలని కాచిగూడ కార్పొరేటర్ ఉమాయాదవ్ అన్నారు. జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో కలర్ బెల్ట్ గ్రేడింగ్‌లో ఉత్తీర్ణులైన 48 మంది కరాటే కరాటే బెల్ట్‌లను ఆదివారం కార్పొరేటర్ ప్రదానం చేశారు. కన్నె రమేశ్‌యాదవ్, కరాటే అకాడమీ వ్యవస్థాపకుడు జీఎస్. గోపాల్‌రెడ్డి, అమృతారెడ్డి, సుభాష్, గణ సంతోషిణిరెడ్డి,యోగిన, షైనీ తదితరులు పాల్గొన్నారు.

కలర్ బెల్ట్ ప్రదానోత్సవంలో పాల్గొన్న కాచిగూడ కార్పొరేటర్ ఉమాయాదవ్, గోపాల్‌రెడ్డి, విద్యార్థులు

నాయిని నర్సింహారెడ్డి క్రికెట్ టోర్నమెంట్

వీఎస్‌టీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం మాజీ మంత్రి నాయిని నర్సింహారెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను సరోజిని క్రికెట్ స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీల్లో నాలుగు జట్లు పాల్గొనగా షిఫ్ట్-3 టీం విజేతగా నిలిచింది. యూనియన్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వి.శ్రీనివాస్‌రెడ్డి మెమొంటోను విజేతలకు అందజేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, నాయకులు బాబీ, నరేదర్‌గౌడ్, రవియాదవ్, రణధీర్‌రెడ్డి, రాములు, అతిక్, శంకర్, మధు, సత్యనారాయణ పాల్గొన్నారు. – చిక్కడపల్లి, ఏప్రిల్ 28